నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,24 నవంబర్ 2024 | 8 పేజీలు

# విల్సన్ మృతి దళిత ఉద్యమానికి తీరనిలోటు

## - సామాజిక కార్యకర్త యస్‌డి నాసర్ పాషా సంతాపం



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్:** టీ.నర్సాపురం గ్రామానికి చెందిన దళిత ఉద్యమకారుడు, ప్రముఖ అంబేద్కరిస్ట్, సామాజిక కార్యకర్త దూబా విల్సన్ (45)అకాల మృతి దళిత ఉద్యమానికి తీరని లోటని సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా అన్నారు. చిన్న వయసులోనే తమ సామాజిక కార్యక్రమాలతో టి నర్సాపురం ప్రాంతంలో గుర్తింపు పొందిన విల్సన్ అకాల మృతి తను ఎంతగానో కలచివేసిందన్నారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

# విద్యతోనే సమాజాభివృద్ధి

## – నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు





**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** విద్యతోనేసమాజం అభివృద్ధి అవుతుందని, విద్య అభివృద్ధి కోసం దాతలు చేసిన సేవలను చిరస్థాయిగా గుర్తుంచుకోవాలని నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మలరామానాయుడు అన్నారు. శనివారం పూలపల్లిలోని గౌతమీ విద్యా సంస్థల్లో విద్యాదాత అద్దేపల్లి సత్యనారాయణమూర్తి 125జయంతి సభ నిర్వహించారు.

ఈ సభకు విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చినమిల్లి దుర్గాప్రసాద్ అధ్యక్షత వహించారు.ఈసభలో మంత్రి మాట్లాడుతూగతంలో ఎంతో మంది విద్యా సంస్థల ఏర్పాటుకు స్థలాలను, పొలాలను దానం చేశారని, అటువంటి వారిలో అద్దేపల్లి సత్య నారాయణ మూర్తి ముఖ్యులు అన్నారు. విద్యాసంస్థల ఏర్పాటుకు ఆయన స్థలాలను దానం చేయటం వల్ల ఎంతోమంది పేదలు, మధ్యతరగతి, విద్యార్థుల అభివృద్ధి అయ్యారన్నారు. ఈసందర్భంగా గౌతమి విద్యాసంస్థల కరస్పాండెంట్ చినమిల్లి దురా ప్రసాద్, ప్రిన్సిపాల్ ఏనుగుపల్లి శివకుమార్‌లను మంత్రి సత్కరించారు. ఈకార్యక్రమంలో అంగర రామ్మోహన్,పీతల శ్రీనివాస్, కర్నేని గౌరు నాయుడు, జీవి, కోడూరు విజయ భాస్కర్, పెచ్చేట్టి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పదవికి, వైసీపీ సభ్యత్వానికి

# 'జయమంగళ' రాజీనామా

**కైకలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలో, కైకలూరులో వైసీపీకి ఎదురుదెబ్బతగిలింది.జయ మంగళ వెంకటరమణ వైసీపీ పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి శనివారం రాజీనామా చేశారు. రాజీనామా లేఖను శాసన మండలి చైర్మన్ కె.మోషేన్ రాజుకు స్పీకర్ ఫార్మేట్‌లో రూపొందించి పంపారు. కైకలూరు మండలంలోని ఆటపాకలో గల ఆయన స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించారు. పదవుల్లో లేనప్పుడే ప్రజలకు సేవ చేసుకునేవాడిని, పదవిలో ఉండి ప్రజలకు సేవచేయలేని పదవి నాకెందుకు ప్రజలకు సేవచేయడమే నాలక్ష్యం అన్నారు. ప్రజా సమస్యలపై అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తే కనీసం అపాయింట్మెంట్ ఇవ్వకుండా అవమాన పరిచారని జయమంగళ వెంకటరమణ అన్నారు .ప్రతిపక్షంలో ఉన్నాం ప్రజలకోసం పాటు పడదాం అన్నా వైసిపినాయకులు ఎవరు పట్టించు కోలేదని ఆయన ఆరోపించారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసిపి నాయకులు నన్ను కొట్టారని, అయినా ప్రజలకు మంచి జరుగుతుందనే ఉద్దేశం తోనే వైసీపీ పార్టీలో చేరాను. తర్వాత కూడా నాకు ఎలాంటి న్యాయం జరగలేదు అని వెల్లడించారు.ప్రజలకు సేవ చేయలేని



ఎమ్మెల్సీ పదవి నాకెందుకు? ప్రజా నాయకుడిగా పేరు తెచ్చుకున్న నేను ప్రజల్లోకి వెళతానని, ప్రజలు ఏదారి చూపిస్తే ఆ దారిలో నడుస్తానని స్పష్టం చేశారు.కొల్లేరు సమస్యలకై ఎన్నోసార్లు కాళ్లు అరిగేలా అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి చుట్టూతిరిగాను, అయినాకనీసం అపాయింట్మెంట్ ఇవ్వలేదు.బయట ధనుంజయరెడ్డి,సజ్జలరామకృష్ణారెడ్డిఉన్నారని, వాళ్లని కలువు నీపని అవుద్ది అంటూ బయటికి తరిమేశారే తప్ప ఏరోజు కూడా తన సమస్యలు చెప్పుకునే అవకాశం ఇవ్వలేదని అన్నారు కొల్లేరు బిడ్డగా కొల్లేరు ప్రజలకు, కైకలూరు నియోజకవర్గం వర్గ ప్రజలకు సేవ చేసుకునేందుకే రాజీనామా చేస్తున్నాను అని జయమంగళ వెంకట రమణ పేర్కొన్నారు.



# హాల్ టికెట్లు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోతే చర్యలు

## – విద్యార్థులకు సమస్యలు ఉంటే 9491041188 కు ఫోన్ చేయండి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలోని అన్ని ఇంటర్మీడియట్, డిగ్రీ, ప్రొఫెషనల్ కాలేజీ యాజమాన్యాలకు, ప్రిన్సిపాల్స్‌కు తెలియ జేయునది ఏమనగా విద్యార్థులకు హాల్‌టికెట్లు జారీచేయుటలో, ఒరిజినల్ సర్టిఫికెట్ల ను ఇవ్వడంలో, అధిక ఫీజులు వసూలు చేసినా అలాంటి ఫిర్యాదులు వచ్చినచో చట్ట రీత్యా అటువంటి కాలేజీ యాజమాన్యాల విషయంలో కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు.

- తరువాయి 2లో..

## జంట హత్యలతో

# ఉలిక్కిపడిన గన్నవరం

### తల్లి,కుమారుడి హత్య
### ఆస్తి తగాదాలే కారణం
### మండవల్లి మండలంలో దారుణం







**మండవల్లి,మేజర్‌న్యూస్:** మండవల్లి మండలం గన్నవరం గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. తల్లి, కుమారుడుని గుర్తు తెలియని దుండగులు కిరాతకంగా హత్య చేసి పరారయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతులు మండవల్లి మండలం లోని గన్నవరానికి చెందిన రొయ్యూరు భ్రమరాంబ (60) సురేష్(21) శనివారం వేకువ జామున తమనివాసం వద్ద విగత జీవులుగా పడి ఉండడాన్ని గుర్తించిన స్థానికులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న ఎస్ఐ రామచంద్రరావు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఏలూరు డీఎస్‌పి శ్రావణ్ కుమార్,సిఐ రవికుమార్‌లు క్లూస్ టీమ్ సహాయంతో పరిశీలన అనంతరం వారు మాట్లాడుతూ శు




క్రవారం అర్ధరాత్రి మెడపై కత్తితో కోసి దుండగులు అతి కిరాతకంగా హత్యచేసినట్లు గుర్తించామన్నారు. మృతుల కుటుంబ నేపథ్యంలో ఆస్తి తగాదాలే హత్యకు కారణమని అనుమానిస్తున్నట్లు డిఎస్పి శ్రావణ్ కుమార్ తెలిపారు. పంచనామా అనంతరం మృతదేహాలను కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జంట హత్యలతో గన్నవరం గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.పోలీస్‌లు, పోలీస్ జాగిలాలు ఊరంతా కలయతిరిగి క్లూస్ సేకరించడంతో బయంతో వణుకుతున్నారు.

# క్యాన్సర్ ఆసుపత్రి రోగులకు పండ్లు పంపిణీ






**– చేసిన ఇన్ఫాంట్ జీసస్ విద్యార్థులు**

**– అభినందించిన ఎస్ఎస్‌సి డైరెక్టర్ రెవ.ఫాదర్ ఇమ్మానియేల్**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** రోగానికి రోగి భయపడకుండా ఉండాలంటే ప్రశాంతమైన వాతావరణం, ఆత్మస్థైర్యంఅలాగే పోషక ఆహారపు అలవాట్లు ఎంతో ముఖ్యమని తెలియజేస్తూ ఇన్ఫాంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు,సిబ్బంది,యాజమాన్యం వంగాయగూడెం గుడ్ సమారిటన్ క్యాన్సర్ హాస్పిటల్‌లో 300 మంది రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ టీ.ఇమ్మానుయేల్ మాట్లాడుతూ శనివారం ఇక్కడ జరుగుచున్న పండ్ల పంపిణీకి కారకులు ఎవరంటే ఇన్ ఫాంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ భువనపల్లి, నిడమర్రు మండలం విద్యార్థిని విద్యార్థులని అభినందించారు. ఒక్కరోజు ఖర్చు పెట్టే వారి స్నాక్స్ డబ్బులతో పండ్లు కొన్నారని తెలిపారు. అన్ని ప్రోగు చేసి 300 మంది క్యాన్సర్ పేషెంట్లకు సేవా దృక్పథంతో పండ్ల పంపిణీ చేయడానికి ముందుకు రావడం ఎంతో హర్షించదగ్గ విషయమని తెలిపారు.ఈ సందర్భంగా ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలను నడిపిస్తున్నటువంటి ఏలూరు మేత్రాణులు, మోస్ట్ రెవరెండ్ డాక్టర్ జయరావు పొలిమేర తండ్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ఇన్ఫాంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ ఎలిజిబెత్,హెచ్ఎం సిస్టర్ ఆరోగ్యం మల్ ఇరువురిని ప్రశంసించి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులను, వారిని ఎంతగానో ప్రోత్సహించి,నడిపిస్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను, ముఖ్యంగా వారి తల్లిదండ్రులను ఫాదర్ ఇమ్మానియేల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ మేతర అజయ్ బాబు, అదేవిధంగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జక్కుల బెనర్జీ,అలాగే వంగాయ గూడెం క్యాన్సర్ హాస్పిటల్ పిఆర్ఓ జాన్ రాజు,జై సాల్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ ఎన్ వీరస్వామి సోషల్ సర్వీస్ సెంటర్ సిబ్బంది డాక్టర్ ఎన్ కృపానం దం,ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎస్ కాసు అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం వంగాయగూడెంలో గల మదర్‌తెరెసా విభిన్న ప్రతిభావంతుల ఆశ్రమమునకు చేరి పోషకాహార నిమిత్తమై పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ టీ ఇమ్మానుయేల్ విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ సంవత్సరానికి ఒకసారి అయినా ఇలాంటి విభిన్న ప్రతిభావంతులకు సహాయం అందించే సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థిని పాల్గొనడం చాలా ముఖ్యమని అన్నారు. యాజమాన్య సిబ్బంది,సిస్టర్స్ కృతజ్ఞతలు తెలియజేస్తూ,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నడిపించాలని ఫాదర్ ఇమ్మానుయేల్ ని ప్రశంసించారు.

# కాకినాడ జిల్లా అభివృద్ధి, కొత్త ప్రాజెక్టుల కోసం పార్లమెంట్‌లో గళం వినిపిస్తా

**– కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, కొత్త ప్రాజెక్టుల కోసం పార్లమె ంట్‌లో గళం వినిపిస్తానని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 25 నుండి డిసెంబర్ 20 వరకు జరగనున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఢిల్లీకి పయనమ య్యారు. అంతకుముందు శుక్రవారం మంగళగిరిలో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ ఎంపీలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని పార్లమెంట్‌లో జనసేన పార్టీ అనుసరి ంచాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ మాట్లాడుతూ శీతాకాల సమావేశాల్లో కూటమి ఎంపీలు రాష్ట్ర అభివృద్ధికి కలిసికట్టుగా పోరాడుతామన్నారు. ముఖ్యంగా కాకినాడ జిల్లా అభివృద్ధి కోసం కొత్త ప్రాజెక్టులు మంజూరుతో పాటు, పెండింగ్ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేసేలా కేంద్ర సహకారం కోరతానని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పార్లమెంటు సమావేశాల్లో వైసిపి ఎంపీలు రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి తమ అధినేత కోసం మాత్రమే పోరాడారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఎంపీలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు.

# గెలుపు, ఓటములు క్రీడాకారులు సమానంగా స్వీకరించాలి

**– జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరం,మేజర్ న్యూస్ :** శనివారం స్థానిక డియన్ఆర్ కళాశాల క్రీడామైదానంలో 16 వ ఈశా గ్రామోత్సవం రూరల్ ప్రీమియం లీగ్ (వాలీబాల్ పురుషులు, త్రో బాల్ స్త్రీలు) – 24 ను జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. వివిధ టీమ్ లలో క్రీడాకారులను పరిచయం చేసుకుని, ఏ ప్రాంతం నుండి వచ్చారని, యోగక్షేమాలను అడిగి తెలుసుకుని విజయం సాధించాలని జిల్లా జాయింటు కలెక్టరు ఆశీస్సులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఆహ్లాదాన్ని అందిస్తాయన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా చాలా అవసరమని యువత గుర్తించాలన్నారు. గెలుపు ఓటములు సహజమని, నేడు ఓటమి రేపటి విజయానికి నాంది అన్నారు. క్రీడా స్ఫూర్తి ప్రతి క్రీడాకారులకు చాల అవసరమని, ఇటువంటి క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరు ప్రతిభ కనబరచి పథకాలు సాధించి పుట్టిన గ్రామానికి, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలన్నారు. కళాశాల సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు) మాట్లాడుతూ ఇటువంటి క్రీడల పోటీలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడలకు మా డియన్ఆర్ కళాశాల ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తూ, స్వాగతం పలుకుతుందని తెలిపారు. ఈషా ఫౌండేషన్ డా.డి.విజయ, ఉపేంద్ర వర్మ, కేపి వర్మ మాట్లాడుతూ మొదటి లెవల్ (క్లస్టర్) మ్యాచ్‌లు రెండు రోజులపాటు పురుషులు వాలీబాల్, స్త్రీలు త్రో బాల్ పోటీలు జరుగుతాయని తెలిపారు.



వీటిలో గెలుపొందిన వారు రెండవ లెవల్‌లోకి అర్హత సాధిస్తారని, వాటిలో గెలుపొందిన వారు డిసెంబరు 28 వ తేదీన కోయంబత్తూరులో జరిగే ఫైనల్స్ కు అర్హత సాధిస్తారని తెలిపారు.

ఫైనల్స్ గెలుపొందిన వారికి రూ 5 లక్షల బహుమతి అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు), ఈశా ఫౌండేషన్ డా.డి.విజయ,ఉపేంద్ర వర్మ, కేపి వర్మ, తహశీల్దారు రావి రాంబాబు, కళాశాల పాలకవర్గ సభ్యులు కునపరాజు రామకృష్ణంరాజు, బి.వి.నరసింహరాజు,పిఇటి ఉపాధ్యాయులు,45 టీమ్స్, పట్టణ ప్రముఖులు, ప్రజలు,విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## హాల్ టికెట్లు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోతే చర్యలు

మొదటిపేజి తరువాయి

అంతేగాక అటువంటి కళాశాలల గుర్తింపును రద్దు పరచబడునని తెలిపారు. జ్ఞానభూమి పోర్టల్ నందు దరఖాస్తు చేసుకున్న ప్రతివిద్యార్థికి ఫీజురియంబర్స్‌మెంట్(ఆర్ టిఎఫ్), మెస్ చార్జీలు (ఎంటిఎఫ్) మంజూరు చేయబడునన్నారు. జిల్లాలోని అన్నికళాశాలల యాజమాన్యాలు ,ప్రిన్సిపాల్స్, విద్యార్థులను వేధింపులకు గురిచేయకుండా,వారికిఅవసరమైన హాల్‌టికెట్లు, ఒరిజినల్ సర్టిఫికెట్లు తక్షణమే ఇవ్వవలసినదిగా తెలిపారు. విద్యార్థులకు తెలియజేయునది ఏమనగా ఏదైనా కలశాలల యాజమాన్యాలు,ప్రిన్సిపాల్స్ మీకు హాల్ టెకెట్లు ఇవ్వకపోయినా అలాగే ఒరిజినల్ ధ్రువ పత్రాలు ఇవ్వకపోయినా, విద్యార్థులు జిల్లాకలెక్టరు వారి గ్రీవెన్స్ సెల్ నెంబరు: 9491041188కు ఫోన్‌చేసి మీ ఫిర్యాధును తెలియపర్చవచ్చున్నారు.

## యుద్ధ ప్రాతిపదికన పల్లె పండుగ పనులు

**– అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం**



**భీమవరం,మేజర్ న్యూస్:** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.శనివారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి డ్వామా,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన పనులపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో జిల్లాలో 368 సిసి బిటి, డబ్ల్యూబిఎంలు నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయవలసి ఉండగా 318 గ్రౌండ్ కాగా,ఇంకా మొదలు పెట్టని 50 పనులను వెంటనే చేపట్టి డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సంబంధించిన అధికారులు ఆదేశించారు. కొన్ని మండలాల్లో రోడ్ల నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలని అయితే పాలకొల్లు అత్తిలి మండలాలు సంబంధించి పురోగతి పెంచాలని అన్నారు. కొన్ని మండలాల్లో రోడ్ల నిర్మాణ పనులు వెనుకబడి వుండటానికి గల కారణాలను జిల్లా కలెక్టర్ పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆరా తీశారు. క్యాటిల్ షేడ్స్ సంబంధించి జిల్లాలో 965 నిర్మాణాలకు శాంక్షన్ ప్రతిపాదన చేయగా 666 పనులు వివిధ దశలలో ఉండగా ఇంకా మొదలు పెట్టని క్యాటిల్ షేడ్స్ పనులు వెంటనే మొదలుపెట్టి 2025 సంవత్సరం జనవరి 16 నాటికి పూర్తిచేయాలని సంబంధం శాఖల అధికారులు ఆదేశించారు. నిర్మాణ పనుల్లో వెనుకబడి ఉన్న తణుకు, యలమంచిలి మండలాల్లో పనులు పురోగతి పెంచాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డ్వామా పిడి డా.కె.సి హెచ్ అప్పారావు, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి కె.ఎస్ ఎస్ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డివిజన్, మండల స్థాయి ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్ వెంకటేశ్వరి

**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** ఖరీఫ్ పంటలో పండించిన ధాన్యాన్ని రైతులు తమకు నచ్చిన రైస్ మిల్లులకు అముకోవచ్చని తహసీల్దార్ జె.వెంకటేశ్వరి చెప్పారు. మండలంలోని చిరతపూడిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేశ్వరి మాట్లాడుతూ మండలంలో ఎంటీయు 1318, ఎంటీయు 7029 రకాల వరి పంటలను రైతులు పండిచారన్నారు. మండలంలో 7,411 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ఇప్పటి వరకు 48 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు విక్రయించు కున్నారన్నారు. మండలంలో చిరతపూడితో పాటు గంగలకుర్రు, పుల్లేటికుర్రు, ఇరుసుమండ, ముక్కామలలో ఉన్న ఆర్బీకేలు, సొసైటీల వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే రైతులు ధాన్యాన్ని విక్రయించుకోవచ్చన్నారు. ప్రభుత్వం ప్రకటించిన తేమ శాతాన్ని అనుగుణంగా ధాన్యంను విక్రయకేంద్రాలకు తీసుకువచ్చి పరీక్షించుకోవాలన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చేలా చూసి వారికి అవగాహణ కల్పించాలని సిబ్బందికి సూచించారు.

# ‘మహిళా చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు





**పెదవేగి,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధానన్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ అధ్యక్షతన శనివారం పెదవేగి గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో “విధాన్ సే సమాధాన్ ( చట్టంతో పరిష్కారం) ఫర్ ఉమెన్ బ్లాక్ లెవెల్ -2” మహిళ చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే రత్న ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి మహిళా చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యముతో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ,జాతీయ మహిళా కమిషన్ సంయుక్తంగా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాయని,ఈ కార్యక్రమంలో మహిళా అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలు అలాగే వారి రక్షణ కొరకు ఏర్పాటు చేసిన చట్టాల పైన అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు. ఈ సదస్సు నందు గృహింస,వరకట్న వేధింపులు, బాలికల పైన లైంగిక వేధింపుల నిరోధ చట్టం,బాధితులకు పరిహారము అంశాల పైన అవగాహన కల్పించారు. అలాగే ఎటువంటి ఉచిత న్యాయ సహాయంకై 15100కి కాల్ చేసిన ఎడల తక్షణ సంబంధిత అధికారులు స్పందించి న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. జిల్లా కోర్టు పరిధిలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ ద్వారా నేరము మోపబడిన అర్హులైన వారందరికీ ఉచితముగా కేసులు వాదించడం జరుగుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎ.పి.వుమెన్ కమిషన్ మెంబర్ బి.వినీత, న్యాయవాదులు జి.మేరీ సునీత,తిగిరిపల్లి సుబ్బారావు,ఏలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొనే సీతారాం,పెదవేగి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్రావు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.వి.ఎన్. మునీశ్వరరావు, డిసిపిఓ సూర్య చక్రవేణి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, నాటుసారా,డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా అవగాహన



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** గంజాయి, నాటుసారా, డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్‌లో భాగంగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పాలకొల్లు పట్టణములో ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డ్రగ్స్ నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు,తీసుకొచ్చిన చట్టాలు తదితర అంశంపై విద్యార్థులకు అవగాహన కలిగించడంతోపాటు వారిసం దేహాలను నివృత్తి చేయడం కూడా జరిగింది.

ఈకార్యక్రమం గంజాయి, డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ దిశగా విద్యార్థుల నుండి ప్రతిజ్ఞ తీసుకోవడంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్,సబ్ ఇన్స్పెక్టర్ జి.రఘు,కానిస్టేబుల్ నాగార్జున,రమేష్ ,ఏఎస్ఎన్ఎం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్,కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి,ఇతర మాదకద్రవ్యాల దుర్వ్యసనాలకు గురికాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అన్ని విద్యాసంస్థల్లోను ప్రిన్సిపాల్ అధ్యక్షతన, సీనియర్ ఫ్యాకల్టీ, విద్యార్థులుతో కలిపి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ కమిటీ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# దళిత సర్పంచ్ నైన నన్ను టార్గెట్ చేసి వేధిస్తున్న సెక్రటరీ

**- మీడియా సమావేశంలో దానం మేరీ నవరత్నకుమారి ఆవేదన**



**కైకలూరు,మేజర్‌న్యూస్:** గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పనిచేయలేని దళిత సర్పంచ్ అని ఇటీవల వచ్చిన సెక్రటరీ ఆరోపిస్తూ తనను వేధిస్తున్నారని కైకలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం కైకలూరు పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుంచి పంచాయతీ సర్పంచ్‌గా విధులు నిర్వహిస్తూ కైకలూరు ప్రజలందరికీ అందుబాటులో ఉంటున్నానని,అయితే కొత్తగా వచ్చిన పంచాయితీ సెక్రెటరీ ఆనంద్ భూషణం అవినీతి సెక్రటరీ అని కైకలూరు పంచాయతీని అవినీతిమ యంగా మారుస్తున్నారని ఆమె ఆరోపించారు. ఒక పంచాయతీ నీటి కులాయి కలెక్షన్‌కు ఇంత రేటు,రెండు నీటి కుళాయిలా కలెక్షన్ లకు ఇంత రేటు అని డబ్బులు వసూలు చేస్తున్నారని, కమర్షియల్ బిల్డింగులకు కైకలూరు పంచాయతీలో అనుమతులు ఇవ్వడానికి లేదని అయినా సరే ఈ సెక్రటరీ కమర్షియల్ బిల్డింగులకు అనుమతులు ఇస్తున్నారని కైకలూరు పంచాయతీని అవినీతిమయంగా మారుస్తున్నారని సర్పంచ్ ఆరోపించారు. పంచాయతీ కార్యాలయంలోకి వెళితే సర్పంచ్ అయినంత మాత్రాన పంచాయతీ కార్యాలయంలో నీకేం పని అని సెక్రటరీ అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సెక్రెటరీ అవినీతిపై నాదగ్గర పూర్తి ఆధారాలు ఉన్నాయని,పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఒక మీడియా ఛానల్‌లో నాపై తప్పుడు ఆరోపణలు చేశారని దానిపై చట్టపరంగా చర్యలకు ముందుకెళ్తానని సర్పంచ్ మేరీ నవరత్నకుమారి తెలియజేశారు. దళిత మహిళా సర్పంచ్ నీ కాబట్టే ఈ విధంగా వేధిస్తున్నారని,సెక్రటరీ తో పాటు ముగ్గురు నాయకులు నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సర్పంచ్ వాపోయారు. దీనిపై ఉన్నత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని,దళిత మహిళా సర్పంచ్ నైన నాకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

## కేంద్ర మంత్రి వర్మకు ప్రభుత్వ విప్ నాయకర్ పరామర్శ



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** పార్లమెంట్ సభ్యులు, కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి, భూపతిరాజు శ్రీనివాసవర్మ తండ్రి, భూపతిరాజు సూర్యనారాయణ రాజు అకాల మరణానికి చింతిస్తూ, శనివారం భీమవరంలోని ఆయన నివాసంలో కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ ను ప్రభుత్వ విఫ్ బొమ్మిడి నాయకర్ పరామర్శించారు.ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ, సూర్యనారాయణ రాజు మృతి తీరని లోటని, శ్రీనివాస్ వర్మకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు వలవల నాని,నిప్పులేటి తారకరామారావు, గుబ్బల మార్రాజు, గంటా కృష్ణ,ఇంటి మురళి,ఒడుగు ఏసుబాబు,మైల వసంతరావు,బెల్లపుకొండ నాయుడు, కైల సతీష్, యర్రంశెట్టి మధు,గన్నాబత్తుల ప్రసాద్, వట్టిప్రోలు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్‌లో పారిశుద్ధ్య పనులు పరిశీలన



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** పట్టణములోని 25వ వార్డు ఆదర్స్‌నగర్‌లో పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య శనివారం పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పనులలో నిర్లక్ష్యం వహించవద్దు అన్నారు. ఆదర్స్ నగర్‌లో పారిశుద్ధ్య తనిఖీలు నిర్వహించగా పారిశుద్ధ్యం పనిలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో 13. వార్డు కౌన్సిలర్ తోట అరుణ, సానిటరి ఇంస్పెక్టర్ వేంద్ర ప్రసాద్,సానిటరి మేస్త్రి కిషోర్ సచివాలయ సిబంది పాల్గొన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టికను పరిశీలించారు.

## యలమంచిల్లో కిడ్నాప్ కలకలం



**పాలకొల్లు/యల మంచిలి, మేజర్‌న్యూస్ :** యల మంచిలి మండలంలో ఒక వ్యక్తి పై కెల్లా శ్రీను తన స్నేహితులతో కలిసి కారులో ఎక్కించుకొని ముగ్గురు వ్యక్తులు బాకీ ఉన్న వ్యక్తిపై దాడి చేసి గాయపరిచారని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు,2లక్షల రూపాయలు తిరిగి ఇచ్చాడని,వడ్డీ బాపతు కొంత బకాయి ఉండటంతో ఈ కిడ్నాప్ జరిగినట్టు తెలిపారు,కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు,

## బైక్ చోరీ - కేసు నమోదు

**పాలకోడేరు,మేజర్‌న్యూస్ :** టీ త్రాగి బయటకు వచ్చి చూసుకునే సరికి తన మోటారు బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకు పోయారని జంగాల సుధాకర్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏస్ఐ రవివర్మ తెలిపారు. ఈనెల 18వ తేదీ సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో పాలకొల్లు వెళ్తూ టీ త్రాగుదామని విస్సాకోడేరు సాయి పూత రేకులు షాప్ వద్ద బైక్ పక్కన పెట్టీ టీ త్రాగి వచ్చేటప్పటికి బైక్ కనిపించ లేదని, చుట్టుపక్కల వెతికినా కనిపించలేదని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల వృద్ధులు అప్రమత్తంగా ఉండాలి





**– డి.ఎస్.పి.శ్రావణ్ కుమార్,త్రీ టౌన్ సిఐ కోటేశ్వరరావు**

**ఏలూరు,మేజర్ న్యూస్:** సైబర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మధు వెంకట రాజా శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డి.ఎస్.పి.శ్రావణ్ కుమార్,త్రీ టౌన్ సిఐ కోటేశ్వరరావుసైబర్ నేరాలు,సోషల్ మీడియా అనర్ధాల గురించి వివరించారు. వృద్ధులు,ఇతర పౌరులు అప్రమత్తంగా ఉండాల్సిన ముఖ్యమైన అంశాలను వివరించారు. సైబర్ నేరగాళ్ల లక్ష్యం – వృద్ధులు సైబర్ నేరగాళ్లు డిజిటల్ టెక్నాలజీని అవకాశంగా తీసుకుని వృద్ధులను ఎక్కువగా లక్ష్యంగా తీసుకుంటున్నారు.వారి ముఖ్యమైన లక్ష్యాలు బ్యాంక్ అకౌంట్ కేవైసీ పూర్తి చేయాలని చెప్పి లింకులు పంపడం.నమ్మబలికి మీవ్యక్తిగత వివరాలు,బ్యాంక్అకౌంట్ సమాచారాన్ని దొంగిలించడం.అజ్ఞాత మెసేజ్‌లు,లింకులు,యాప్‌లు అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే యాప్‌ల డౌన్‌లోడ్స్,మెసేజ్‌లు, లేదా లింకులను ఓపెన్ చేయరాదని డిఎస్పి,సిఐ సూచించారు. ఓపెన్ చేసినచో మీ ఫోటోలు, రహస్య సమాచారం, బ్యాంక్ డీటైల్స్ సైబర్ నేరగాళ్లకు అందుబాటులోకి వస్తాయి. నకిలీ కాల్స్ – అవగాహన సీబీఐ,ఈడీ అధికారుల పేరుతో ముంబై, కలకత్తా, మద్రాస్, లేదా న్యూఢిల్లీ నుండి కాల్ చేసి, మీరు నేరాలకు సంబంధించి కేసుల్లో ఉన్నారని నమ్మబలికే ప్రయత్నం చేస్తారు.డబ్బు కట్టాలని ఒత్తిడి చేస్తారు.

ఇలాంటి కాల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మకూడదు కేవైసీ అప్‌డేట్ పేరిట బ్యాంక్ అకౌంటు స్తంభించబడుతుందని నమ్మబలికి, లింకులు లేదా ఓటీపీలను అడుగుతారు. ఇలాంటి సమాచారాన్ని అందించడం ద్వారా అకౌంటు హ్యాక్ అవుతుందన్నారు.సైబర్ నేరాలకు గురైతే – టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ సైబర్ నేరాలకు గురైన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కి సమాచారం అందించాలని కోరారు.

## డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు సహకరించాలి : ఎక్సైజ్ సిఐ




**భీమడోలు,మేజర్‌న్యూస్:** డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ, సహకారాలు అందజేయాలని భీమడోలు ప్రొహిబిషన్,ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సత్యనారాయణ కోరారు. తమ శాఖ ఆధ్వర్యంలో భీమడోలు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల వేదికగా శనివారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉత్తమ సమాజస్థాపన, ఉజ్వల భవిష్యత్తు కోసం ఆరోగ్యకరమైన సమాజ స్థాపన అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు,జాతీయ సేవా పథకం కెడెట్ల భాగస్వామ్యంతో పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, యాంటీ డ్రగ్స్ గల సమాజ స్థాపన,డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే అనర్థాల గురించి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసంగించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ భీమడోలు ఎస్సై శివధర్, కళాశాల ప్రిన్సిపాల్, వయసు ప్రిన్సిపాల్, మరియు వైస్ ప్రిన్సిపాల్ రవి కుమార్, భవాని సింగ్ పాల్గొన్నారు.

## 12 మద్యం సీసాలు స్వాధీనం

**: మహిళ అరెస్టు**



**కుకునూర్,మేజర్‌న్యూస్** : జంగారెడ్డిగూడెం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె శ్రీను బాబు ఆధ్వర్యంలో కుక్కునూరు మండలం కొండపల్లి గ్రామంలో 12 మద్యం సీసాలతో ఒక మహిళను అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసినామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీను బాబు తెలియజేశారు. జంగారెడ్డిగూడెం,జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలలో బెల్లపు ఊటలు గాని సారా తయారీ కేంద్రాలు గాని,సారాయి అమ్మకాలు జరుగుతున్న గాని అక్రమ మద్యం నిల్వలు ఉన్నా గాని ఎవరైనా మాకు సమాచారం అందించినట్లయితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె శ్రీను బాబు తెలియ పరిచారు.ఈదాడులలోఎస్ఐలు జివెంకటలక్ష్మి ఎస్ఎన్ఎస్ సుబ్రమణ్యం మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హైందవ శంఖారావానికి తరలిరండి

**– రాష్ట్ర కన్వీనర్ తనికెళ్ల సత్య రవికుమార్ పిలుపు**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** హిందూ దేవాలయాలకు స్వయంప్రతిపత్తి హిందూ ధర్మ సంస్కృతి పరిరక్షణ కోసం జనవరి 5న విజయవాడలో జరగబోయే "హైందవ శంఖారావం"కి ప్రతిఒక్క హిందువు తరలిరావాలని హైందవ శంఖారావం రాష్ట్రకన్వీనర్ తనికెళ్ల సత్య రవికుమార్ పిలుపునిచ్చారు.శనివారం జీలుగుమిల్లిలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘ్‌చాలక్ గద్ద మణుగు సత్య నారాయణ అధ్యక్షతన జీలుగుమిల్లి మండల హైందవ శంఖారావం సన్నాహక సమావేశం జరుగగా ముఖ్యఅతిథిగా రవికుమార్ పాల్గొని హైందవ శంఖారావం సమావేశానికి తరలిరండి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామాలలోనూ ప్రతి హిందువు గడపకి హైందవ శంఖారావం కరపత్రాలు పంపిణీ చేసి వారిలో చైతన్యము నింపుటకు హిందూ దేవాలయాలు వ్యవస్థ బలోపేతానికి హిందూ ధర్మ ప్రచారానికి కృషి చేయాలన్నారు. విశ్వ హిందూ పరిషత్‌ఆధ్వర్యంలో హిందూ సంస్థలన్నీ పనిచేయాలని అదేవిధంగా డిసెంబర్ 1న జీలుగుమిల్లిలో "మినీ హైందవ శంఖారావం సమ్మేళనం" జగదాంబ అమ్మవారి తిరునాళ్ళు జరిగే సభా ప్రాంగణాన సమావేశం జరుగుతుందనిఈసమావేశానికి ప్రతిహిందువు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 1వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 1600 హైందవ సమ్మేళనం సమావేశాలు ఒకేరోజు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బజరంగ్దళ్ సంయోజిక్ బొంతు నాగరాజు, సహ సంయోజక్ కూరాకుల లక్ష్మణ్, పివి సుబ్బారెడ్డి, చాత్రాతి ప్రసాద్, యాండ్రా శేఖర్, రేపాక గోపాలం, తెల్లం వెంకటేశ్వరరావు, బుజ్జి ప్రసాదు, కొత్తూరి రాజేష్,బొంతు రామకృష్ణ,పసుపులేటి కృష్ణమోహన్, మంగళగిరి శ్రీనివాస్, రాగం సత్య నారాయణ రాంబాబు, మురళి, నాని,ఆనంద్ వేదుల జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రిని పరామర్శించిన ముదునూరి



**భీమవరం,నర్సాపురం,మేజర్‌న్యూస్ :** కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ గారి తండ్రి భూపతిరాజు సూర్యనారా యణరాజు అనారోగ్యంతో ఇటీవల మరణించారు. శనివారం వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు భీమవరంలోని కేంద్ర మంత్రి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.ఆయన వెంట పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## కనకరాజు సూరికి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ నాయకర్



**భీమవరం,నర్సాపురం,మేజర్ న్యూస్:** రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన, జనసేనపార్టీ రాష్ట్ర నాయకులు కనకరాజు సూర్యనారాయణ రాజు (సూరి)ని, భీమవరంలోని ఆయన నివాసంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు వలవల నాని, నిప్పులేటి తారక రామారావు, గుబ్బల మార్రాజు,ఒడుగు ఏసుబాబు, కైల సతీష్, మైల వసంతరావు, గంటా కృష్ణ,యర్రంశెట్టి మధు, ఇంటి మురళి, వట్టిప్రోలు సతీష్, గన్నాబత్తుల ప్రసాద్, పొన్నమండ ముత్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో నాసా కిట్స్ అందజేసిన ప్రొఫెసర్ నిత్యానంద రెడ్డి




**తణుకు,మేజర్ న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నాసా కాంటెస్ట్ కుశ్రీ చైతన్య విద్యాసంస్థలు ప్రతి సంవత్సరం కొన్ని ప్రయోగాలు పంపడం జరుగుతూనే ఉంది. అదే రీతిగా తణుకు శ్రీ చైతన్య పాఠశాల యందు 15 మంది విద్యార్థులు ఉపాధ్యాయుల సహకారంతో రెండు ప్రయోగాలు రూపొందించారు. ఇందులో భాగంగా ఈరోజు 15 మంది చిన్నారులకు నాసా కిట్స్‌ను శ్రీ చైతన్య యాజమాన్యం అందజేశారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ కె నిత్యానంద రెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దేశవ్యాప్తంగా నిర్వహించే ఇటువంటి పోటీ పరీక్షలకు చిన్నారులు పోటీ పడడం చాలా ఆనందదాయకమనిఈవిధమైన కార్యక్రమాలు విద్యార్థి, విద్యార్థుల మేధాసంపత్తిని పెంచుతాయని, అబ్దుల్ కలాం వంటి వ్యక్తులుగా మారడానికి ఈప్రయోగాలు ఉపయోగపడతాయని అసిస్టెంట్ ప్రొఫెసర్ నిత్యానంద రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల సురేఖ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి నైపుణ్యాలను వెలికితీసే కార్యక్రమాలకు శ్రీ చైతన్య యాజమాన్యం తోడ్పాటు కల్పిస్తుందని తెలియజేశారు. చిన్నారులకు ఏజీఎం పార్థసారథి, కోఆర్డినేటర్ రామారావు అభినందనలు తెలియజేశారు.అనంతరం అసిస్టెంట్ ప్రొఫెసర్ నిత్యానంద రెడ్డిని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సత్కరించారు. ఈకార్యక్రమంలో డీన్ శ్రీనివాసరావు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు తరుణ్, రాజు పాల్గొన్నారు.

# బాలోత్సవం బ్రోచర్ ఆవిష్కరించిన డిఇఓ వెంకట లక్ష్మమ్మ

## – విద్యా సంస్థలు ప్రోత్సహించాలని పిలుపు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జనవరి 24, 25 తేదీల్లో నిర్వహించే హేలాపురి బాలోత్సవం ఐదవ పిల్లల సంబరాలు విజయవంతం కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎమ్ వెంకట లక్ష్మమ్మ విజ్ఞప్తి చేశారు. జిల్లా డీఈఓ ఆఫీసులో బాలోత్సవం బ్రోచర్ను ఆహ్వాన సంఘం పెద్దల సమక్షంలో డీఈవో ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని ఆహ్వాన సంఘం నిర్వాహక కార్యదర్శి గుడిపాటి నరసింహారావు సమన్వయం చేశారు. దరఖాస్తు, నియమ నిబంధనల పేపర్లు ఎకనాలజీమెంట్ తో కూడిన ఆవిష్కరించారు. మొదటి కాపీని ఆహ్వాన సంఘం చైర్మన్ అడుసుమిల్లి నిర్మల, అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు,వర్కింగ్ ప్రెసిడెంట్లు విజీఎంవిఆర్ కృష్ణా రావు, ఎం ఎస్ఎంఎస్ కుమార్, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ గుడిపాటి నరసింహారావు లకు అందజేశారు. అనంతరం డిఇఓ వెంకట లక్ష్మమ్మ మాట్లాడుతూ ఏలూరు పరిసర ప్రాంతాల వివిధ రంగాలకు చెందిన పెద్దలు హేలాపురి బాలోత్సవం పేరుతో పిల్లలసంబరాలు నిర్వహిస్తున్నఅందరికీ అభినందన లు తెలియజేశారు. విద్యాలయాల వారు ప్రోత్సహించి బాలోత్సవంలో పాల్గొనేలా శిక్షణ ఇవ్వాలని అన్నారు. అడుసుమిల్లి నిర్మల మాట్లాడుతూ ఐదో పిల్లల సంబరాలు జనవరి 24 25 తేదీల్లో గతంలో వలె అన్ని తరగతుల వారు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ నాలుగు పిల్లల సంబరాలు నిర్వహణకు తోడ్పడిన విధంగా దేశ భవిష్యత్తు కి తోడ్పడే ప్రయత్నానికి అందరూ సహకరించి తోడ్పడాలని అన్నారు. ఐదవ పిల్లలు సంబరాలు వట్లూరులోని సిద్ధార్థ వెస్ట్ స్కూల్ నందు నిర్వహించడానికి కమిటీ నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు, పిడి రత్నాకర్ రావు,ఎస్ కస్తూరి రావ్,వి సురేష్, ఎ.మోహిని పద్మజావాణి,మేతర అజయ్ బాబు, ఎస్ ఎన్‌కట్టా,పికనకదుర్గ,ఎస్‌రవి,కె.సోమలా నాయక్,కే శ్రీనివాసరావు,పిశ్రీనివాసరావు,పి.భారతి,ఎ.కోహిమా,సుకన్య పాల్గొన్నారు.

# రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి



**మండవల్లి,మేజర్‌న్యూస్:** రాజ్యాంగం మనజీవన విధానాన్ని నిర్దేశించే ఒకమార్గ దర్శిఅని,అందుకే రాజ్యాంగాన్ని మన ధర్మశాస్త్రంగా పరిగణించటం చాలాముఖ్యమని ప్రజాస్వామ్య పరిరక్ష ణ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఎల్.ఎస్.భాస్కరరావు, మండలశాఖ అధ్యక్షుడు టి.అప్పారావు,కోశాధికారి, హైస్కూల్ హెచ్ఎం బందారు వెంకయ్యలు అన్నారు. ప్ర.ప.ఐక్యవేదిక మండవల్లి మండలశాఖ ఆ ధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా 4వరోజు శనివారం విశ్వభారతి హైస్కూల్ (ప్ర భుత్వగుర్తింపు పొందిన విద్యాసంస్థ)లో శనివారం “భారత రాజ్యాంగ పీఠిక” ఫ్లెక్సీ బ్యానర్లుప్రదర్శించి విద్యార్థులతో చదివించి అవగాహన కలిగించారు. అనంతరం రాజ్యాంగమే మనధర్మశాస్త్రం” అని అక్షరాలలో తెలుపు ప్ల కార్డులను వరుసక్రమంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఈదేశపు మూల ఆస్తేనని,మీరంతా సమాజానికి ఉపయోగ పడే విధంగా వీరిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్ర భుత్వాలు ప్రతిఒక్కవిద్యార్థిపై ఎంతోధనం ఖర్చుచే స్తుందన్నారు. వారికిచిన్నతనంనుంచే మనఒప్పందమై న రాజ్యాంగాన్నిగూర్చి, స్వాతంత్ర సమరయోధులత్యా గాలనుగురించి ప్రదర్శనలు,కథలు ఆటపాటల రూపంలో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌజన్య, నాగమల్లి,కనకరత్నం,ప్రసన్న.అంజిని పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలపై అవగాహన



జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్: మత్తుపదార్థాలు వినియోగించడం ద్వారా కుటుంబాలు చిన్నా భిన్నమవుతాయని వాటికి బానిసలు కావొద్దు అంటూ కామయ్యపాలెం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించమని ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను బాబు తెలిపారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గంజాయి,డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని అవగాహన కల్పించారు. అలాగే మండలంలోని కామయ్యపాలెం శివారు అటవీ ప్రాంతంలో నాటుసారా తయారీ కొరకు ఉపయోగించే 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు.ఈ దాడులలో ఎన్ఫోర్సుమెంట్ ఇన్స్పెక్టర్ ఫణికుమార్,ఈఎస్ స్క్వాడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎండి ఆరిఫ్, సిబ్బంది,జంగారెడ్డిగూడెం స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్లు ఎస్ ఎన్ ఎస్ సుబ్రహ్మణ్యం, జి వెంకటలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు

# రైతులకు మద్దతు ధరల కోసం గ్యారంటి చట్టం తేవాలి

## – 26న కలెక్టరేట్ ముందు మహా ధర్నా




**ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్:** రైతులకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం తీసుకురావాలని, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఈనెల 26న ఏలూరు కలెక్టరేట్ ముందు జరుగుతున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎం.నాగులపల్లిలో శనివారం సాయంత్రం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రైతులకు కరపత్రాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. రైతుల పండించిన పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ఖర్చుకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయించాలని కోరారు. రైతుల పంట రుణాలు మాఫీ చేయాలన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి, నిర్వాసితుల పునరావాసానికి పూర్తి నిధులు కేంద్ర ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు వర్తించేలా సమగ్ర పంటల బీమా పథకం తీసుకురావాలని కోరారు.పంటల బీమా ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వమే భరించాలన్నారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# గౌడ కార్తీక వనసమారాధనను విజయవంతం చేయాలి



**కైకలూరు,మేజర్ న్యూస్,** ఈ నెల 25న సోమవారం మండవల్లి మండలం భైరవపట్నం గ్రామం శోభనాద్రిపురం అగ్రహారం శివాలయం నందు నిర్వహించనున్న కైకలూరు నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘ 20వ కార్తీక వన సమారాధనను విజయవంతం చేయాలని రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పోసిన చెంచు రామారావు, బొర్రా చలమయ్యలు పిలుపునిచ్చారు. శనివారం భైరవపట్నం గ్రామంలో సమారాధన ఏర్పాట్లపై జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, మంత్రి అనగాని సత్యప్రసాద్,పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తిలు పాల్గొంటారని తెలిపారు. అనంతరం నూతనంగా పదవులు పొందిన ముఖ్య అతిథులకు సత్కారం చేయనున్నట్లు పేర్కొన్నారు.కావున కైకలూరు నియోజకవర్గంలోని గౌడ సోదురులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి వన సమారాధన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘ నేతలు పరస ఏడుకొండలు, మన సమారాధన కమిటీ చైర్మన్ పడమట గణేష్ బాబు, కట్టా నాగబాబు, మేకా విజయ్, కట్ట జగన్‌లు పాల్గొన్నారు.

## వరకట్న పీడిత మహిళలు 181కు ఫోన్ చేయ్యాలి



**పాలకోడెరు మేజర్ న్యూస్,** వరకట్న వేధింపులకు గురయ్యే మహిళలు టోల్ ఫ్రీ నెంబర్ 181కు ఫోన్ చేయాలని, అలాగే బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలను అవగాహన చేసుకుని, వ్యతిరేకించాలని ఒన్ స్టాప్ సెంటర్ కౌన్సిలర్ ఏం.సూర్య ప్రభ కోరారు. శనివారం నాడు విస్సకోడెరులోని సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మిషన్ శక్తి పథకంలో భాగంగా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పారా మెడికల్ కౌన్సిలర్ జీ.దీప్తి మాట్లాడుతూ స్వీయ రక్షణ గురించి ఋతుస్రావం సమయంలోతీసుకోవాల్సినజాగ్రత్తలగురించి కూలంవివరించారు.

## ఘనంగా శ్రీసత్యసాయిబాబా 99వ జన్మదినోత్సవ వేడుకలు



**భీమడోలు,మేజర్‌న్యూస్:** సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీసత్యసాయిబాబా 99వ జన్మదినోత్సవ వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. స్థానిక సొసైటీ వీధిలోని సేవాసమితి భవనంలో శనివారం తెల్లవారుజాము నుంచి విశేష కార్యక్రమాలు జరిగాయి.అనంతరం నిర్వహించిన బాలవికాస్ విద్యార్థుల నృత్యప్రదర్శనలు,శ్రీఆంజనేయం రూపకం ఆహుతులను మంత్రముగ్ధలను చేసాయి. రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో ఆశ్రం ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంపు, మందులు పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం భారీ అన్నసమా రాధన కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేసారు. ఈసంద ర్భంగా మండల శాఖ శ్రీసత్యసాయి బాబా సేవాసమితి కన్వీనర్ సత్య సాయి మాట్లాడుతూ శ్రీసత్యసాయి చూపిన సేవా,ప్రేమ మార్గంలో తమ సేవాసమితి పనిచేస్తుందని, సత్యసాయి 99జన్మదినోత్సవం పురస్కరించుకొని ఉచితవైద్యశిబిరం, అన్నసమారాధన కార్యక్రమం అదేవిధంగా ఇటీవల విజయవాడ విపత్తు సమయంలోనూ వితరణ కార్యక్రమం చేపట్టాని, మొక్కలు నాటడం, చలివేంద్రాలు ఏర్పాటు ముఖ్యంగా ప్రతి ఆదివారం శిక్షణ తీసుకుంటున్న బాలవికాస్ చిన్నారులు గురించి వివరించారు.

# ఘనంగా అద్దేపల్లి జయంతి ఉత్సవం






**- 100వ రక్తదాన శిబిరం**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** చరిత్రలో స్వాతంత్ర సమరయోధులు, విద్యాదాత, నిస్వార్థ ప్రజా సేవకులు అద్దేపల్లి సత్యనారాయణమూర్తి దాతృత్వ సేవలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.శనివారం పూలపల్లి గౌతమి జూనియర్ కళాశాల ప్రాంగణంలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటు ప్రతినెల నిర్వహించే కార్యక్రమంలో భాగంగా అద్దేపల్లి జయంతి ఉత్సవ వేడుకల సభలో ఆయన మాట్లాడారు.ముందుగా అద్దేపల్లి చిత్రపటానికి ఎన్డీఏకూటమి నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కోసి అందరికి పంచారు. సేవా కార్యక్రమంలో భాగంగా 100వ రక్తదాన శిబిరంను జనసేననాయకులు బోనం చిన్న బాబు ప్రారంభించారు. పలువురు యువకులు రక్తదానం చేశారు. వీరిని మంత్రి రామానాయుడు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ నాడు అల్లూరి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు,నేడు అద్దేపల్లి 125వ జయంతి వేడుకలు సంవత్సరం పాటు ప్రతి నెల నిర్వహిస్తున్నామన్నారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో మున్సిపల్ చైర్మన్‌గా అద్దేపల్లి క్విట్ ఇండియా ఉద్యమానికి మద్దతుగా మున్సిపల్ తీర్మానం చేసినందున ఆయన కౌన్సిల్‌ను బ్రిటిష్ పాలకులు రద్దు చేసినా ఎదురు నిలబడిన పోరాట యోధుడని మంత్రి అభివర్ణించారు.ఆనాటిస్వాతంత్ర ఉద్యమస్ఫూర్తిని ప్రజల్లో కలిగించేందుకు పాలకొల్లు పర్యటనకు వచ్చిన గాంధీజీ వంటి ఎందరో నాయకులకు బాసటగా నిలిచారన్నారు. పాలకొల్లు మొదటి శాసన సభ్యునిగా ప్రజా సేవకు అంకితమయ్యారన్నారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య వర్గానికి చెందిన ప్రముఖులతో పాటుకళాశాల కరస్పాండెంట్ దుర్గాప్రసాద్, ప్రిన్సిపల్ శివకుమార్‌లను మంత్రి రామానాయుడు సత్కరించారు .సాంస్కృతిక కార్యక్రమంలో ఆలరించిన బాలికలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, బోనం చినబాబు, ఉన్నమట్ల కభర్ధి, పెచ్చేట్టి బాబు గండేటి వెంకటే శ్వరరావు, కర్నేన రోజారమణి,నిట్టల శైలజ, జక్కంపూడి కుమార్,కొల్లు కొండ ప్రసాద్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు,కోడి విజయభాస్కర్, పెచ్చెట్టి పెద్దిరాజు,రేపాక ప్రవీణ్ భాను, అద్దేపల్లి మనవడు మోహన్,గాది సుబ్బారావు, దీప్తి అప్పారావు, పీతల శ్రీనివాస్, కడలి గోపి, జానీ, మేడిశెట్టి కేశవ, చినిమిల్లి గణపతి,ఇంటి శ్రీరాములు, పొట్నూరి శ్రీనివాస్, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్,, తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ దళాల ఫ్లాగ్ డే స్టిక్కర్లు, కారు ఫ్లాగ్స్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**భీమవరం, మేజర్ న్యూస్:** స్థానిక కలెక్టరేటు జిల్లా కలెక్టరు చాంబర్ నందు శనివారం డిసెంబర్ 7 తేదీన జరుగనున్న సాయుధ దళాల పతాక ఆవిష్కరణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఈ సంవత్సరం ఫ్లాగ్ డే స్టిక్కర్లు, కారు ఫ్లాగ్స్ ను ఆవిష్కరించారు. స్టిక్కర్లను, ఫ్లాగ్స్ ను విద్యార్థులకు, వివిధ వర్గాలకు సాయుధ దళాల పతాక విరాళాల సేకరణకు అందజేయడం జరగనున్నది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో సాయుధ దళాల పతాక విరాళాలను విరివిగా సేకరించాలని సూచించారు. ఈ స్టిక్కర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారి కె వి ఎస్ ప్రసాదరావు, తదితరులు ఉన్నారు.



# క్రీడలంటే గెలుపోటములు కాదు - సవాళ్లను స్వీకరించడం





**- పోలీసు వార్షిక క్రీడోత్సవాలలో ఐజి,ఎస్‌పి**

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా పోలీస్ స్పోర్ట్స్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలూరు రేంజ్ ఏలూరు ఐజి జి వి జి అశోక్ కుమార్ హాజరయ్యారు. ఐజిని జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానం పలికారు. ముందుగా ఏలూరు, జంగారెడ్డిగూడెం పోలవరం నూజివీడు సబ్ డివిజన్ పోలీస్ అధికారులు ఆర్మ్ డ్ రిజర్వు క్రీడాకారులు గౌరవ వందనం సమర్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎంతో బిజీ షెడ్యూల్ ఉన్న పోలీస్ అధికారులు అందరూ ఉత్సాహంగా పాల్గొని ఆటల పోటీలలో టీమ్ స్పిరిట్ ప్రదర్శిస్తూ విజయాలు సాధించినట్లు తెలిపారు. ఒక మనిషిగా సాధించలేనటు వంటి విజయాలను సమిష్టిగా సాధించవచ్చునని,ఆటల పోటీలలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరూ టీమ్ స్పిరిట్‌ని ప్రదర్శించి మంచి ఆటలు పోటీలలో పాల్గొన్నారు అని పేర్కొన్నారు. ఐజి జివి జి అశోక్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు అంటే కేవలం గెలవడం లేదా ఓడిపోవడం మాత్రమే కాదు. అవి ప్రతిసారీ సవాళ్లను స్వీకరించడం, వాటినుంచి నేర్చుకోవడం మన సామర్థ్యాలను నిరూపించుకోవడం అని పేర్కొన్నారు. ప్రతి మనిషి రోజుకి 10వేల అడుగులు నడవగలిగితే అది చాలా మంచిదని అది కుదరని పక్షంలో కనీసం 6వేల అడుగులు నడవగలిగితే మీ గుండెకు మీ శరీరానికి ఎంతో మేలు చేస్తుందని ప్రతి ఒక్కరూ నడకను ప్రారంభించాలని ఐజి సూచించారు.

అనంతరం విజేతలందరికీ ఐ జి ఎస్ పి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీఅడ్మిన్‌ఎన్. సూర్యచంద్రరావు,ఏ ఆర్ అదరపు ఎస్పి ఎన్‌ఎస్‌ఎస్ శేఖర్ ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్,పోలవరం డిఎస్పి ఎం.వెంకటేశ్వర్ రావు, జంగారెడ్డి గూడెం డిఎస్పి యు రవిచంద్ర,డిటిసి డిఎస్పీ ఎఆర్ డి ఎస్ పి శ్రీహరి, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు,ఏలూరు త్రీటౌన్‌ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, గణపవరం ఇన్స్పెక్టర్ ఎం సుభాష్, నూజివీడు ఇన్స్పెక్టర్ సత్య శ్రీనివాస్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.
ఈ ఆటల పోటీలలో ఓవరాల్ ఛాంపియన్ కానిస్టేబుల్ 108 ఏలూరు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ ఎంపికయ్యారు.

## నరసాపురం లేస్‌కు అంతర్జాతీయ గుర్తింపు

**- సోమవారం ఢిల్లీలో భౌగోళిక సూచి సర్టిఫికెట్ అందుకోనున్న కలెక్టర్ నాగరాణి**





**భీమవరం,మేజర్‌న్యూస్:** నరసాపురం లేస్‌కు భౌగోళిక సూచిక (జిఐ) ఎంపికతో అంతర్జాతీయ గుర్తింపు సాధించినట్లు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.ప్రత్యేక ఉత్పత్తుల ప్రోత్సాహం,మార్కెట్ లింకేజి,బ్రాండింగ్ ప్రమోషన్ లక్ష్యంగా దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర జౌళి శాఖ ఆధ్వర్యంలో ఈనెల 25న ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. భారతీయ టెక్స్‌టైల్ పరిశ్రమలో ముఖ్య భాగంగా,చేతితో నేసిన,చేతితో తయారు చేసిన వస్త్రాలు దేశంలో భౌగోళిక సూచిక నమోదిత ఉత్పత్తుల పట్టికలో అగ్రగామిగా ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఎంపిక చేసిన 8 జౌళి చేతి ఉత్పత్తుల్లో పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం లేసు కూడా జిఐ గుర్తింపు లభించిందని,జిఐ ట్యాగ్ చేయబడిన ఉత్పత్తులతో వేలాది మంది నేత కార్మికులు, కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వగలుగుతామని నాగరాణి వివరించారు. స్థిరమైన మార్కెట్ అను సంధానాన్ని అందించడానికి,చేనేత ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్ సహకారంతో జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నవంబర్ 25న న్యూఢిల్లీలోని హొటల్ ఒబెరాయ్‌లో ఒక రోజు అంతర్జాతీయ వర్క్‌షాప్‌ని నిర్వహిస్తోందన్నారు. ఈ సందర్భంగా 70 కంటే ఎక్కువ జిఐ ట్యాగ్ చేయబడిన ఉత్పత్తులు ప్రదర్శించబడతాయని, నరసపూర్ క్రోచెట్ లేస్ ప్రొడక్ట్స్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్‌కు కేంద్ర జౌళి శాఖ నుండి జిఐ సర్టిఫికేట్‌ను అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ గుర్తింపుతో పాటు,రాష్ట్రంలో జిఐ గుర్తింపు పొందిన ఉత్పత్తుల్లో ఒకటిగా నిలవడానికి కారణమైన తయారీదారులకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## జనవరి 5న దేవాలయాల రక్షణ కోసం హైందవ శంఖారావం

**- ఆంధ్రప్రదేశ్ సహ్ ప్రాంత ప్రచారక్ జనార్దన్**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** హిందూ దేవాలయాల రక్షణ కోసం జనవరి 5వ తేదీన విజయవాడలో నిర్వహిస్తున్న హైందవ శంఖారావం బహిరంగ సభకు ప్రతి హిందువు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ సహ్ ప్రాంత ప్రచారక్ జనార్దన్ పిలుపునిచ్చారు. ఏలూరు అంబికా ఫ్లవర్స్‌లోని శనివారం సాయంత్రం ఏలూరు నగర హైందవ శంఖారావం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు హిందూ సంఘాల ప్రతినిధులు, విశ్వహిందూ పరిషత్ పరివార్ క్షేత్రాలు చెందిన వారు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు. ప్రతి గ్రామం నుంచి హిందువులు తరలి వచ్చి శంఖారావాన్ని విజయవంతం చేయవలసిన అవసరం ఉందన్నారు.

హిందూ దేవాలయాలలో హిందూ ఉద్యోగులు మాత్రమే పని చేయాలని, ఇతర మతాలకు చెందిన ఉద్యోగులను వెనక్కి పంపించాలి అనే పలుడిమాండ్‌లతో దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో నిర్వహిస్తున్నహైందవ శంఖారావసభ కోసం అన్ని గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని, కమిటీల ద్వారా పెద్ద సంఖ్యలో హైందవ శంఖారావంకు తరలి రావాలి సూచించారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో హైందవ శంఖారావం నాయకులు కస్తూరి సూర్య ప్రకాష్, మేడిశెట్టి పాములు,పవన్, తదితరులు పాల్గొన్నారు.